
సుల్తానాబాద్‌రూరల్: గొల్లపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ బాలాజీరావు, నాయకులు


పెద్దపల్లి రూరల్: రాఘవాపూర్‌లో ప్రచారం చేస్తున్న మర్కులక్ష్మణ్, నాయకులు


పెద్దపల్లి రూరల్: హన్మంతునిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ స్రవంతి

# ఎమ్మెల్యేగా దాసరిని గెలిపించండి

- **సంక్షేమం అందని గడపలేదు.. అభివృద్ధి చెందని గల్లీ లేదు..**
- **మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి**
- **గామాల్లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**
- **పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు**


ఓదెల: గ్రామంలో నినాదాలు చేస్తున్న ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, అక్టోబర్28: సీఎం కేసీఆర్ సహకారం, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నాయకత్వంలో పెద్దపల్లి నియోజక వర్గంలో సంక్షేమని పొందని గడపలేదు.. అభివృద్ధి చెందని గల్లీ లేదని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి తెలిపారు. పట్టణంలోని 23 వార్డులో బీఆర్ఎస్ నాయకులతో ఆమె ఇంటింటా ప్రచా రం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. 2014కు ముందు పెద్దపల్లి ఎట్లుండే? ఇప్పుడేట్ల ఉంది? అని ఒక్క సారి మననం చేసుకోవాలన్నారు. పెద్దపల్లిని అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్నాం.. కలలో కూడా కారు గుర్తును మరవద్దని సూచించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి కారు గుర్తు ఓటు వేసి అఖండ విజయం కట్టబెట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు అలుగువెల్లి కృష్ణారెడ్డి, పోతరాజుల సంపత్, ఇను గాల తిరుపతి రెడ్డి, ఎడెల్లి చంద్రారెడ్డి, కంది భూమయ్య, కంది ప్రసాద్, సతీష్, సంపత్, ఫహీం, కనకరాజు, కమటం శ్రీధర్, శ్రీకాంత్, విజయలక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.

**• అభివృద్ధిని చూసి ఓటెయండి**

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28: గులాబీ దళపతి కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎప్పటికీ అర్హులకు అందలాంటే కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి ప్రజలకు విజ్ఞప్తిచేశారు. శనివారం రాత్రి 7గంటలకు 12వ, వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వమించారు. ఈ సందర్భంగా గడప , గడపకు బీఆర్ఎస్ అనే నినాదంతో వార్డులో ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజల తాగునీటి కష్టాలను సీఎం కేసీఆర్ ముందు చూపు, దార్శనికథతతో మిషన్ భగీరథ ద్వారా పెద్దపల్లికి తాగునీటి సరఫరా చేశారని గుర్తుచేశారు. దీనిద్వారానే నేడు పట్టణంలో నిత్యం నీటి కష్టాలు లేకుండ తాగునీరు పట్టణ ప్రజలకు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలకే దక్కుతుందన్నారు. పెద్దపల్లి పట్టణభివృద్ధికి అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, ప్రధాన కూడళ్ళలో మహానుభావుల విగ్రహాలు నెలకొల్పడం, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, కూనారం–పెద్దపల్లి రోడ్డుపైన ప్లైవర్ బ్రిడ్జి నిర్మాణం శరవేగంగా చేయడం లాంటి అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజల సమస్యలు పట్టని కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేప్పే తప్పుడు మాటలను ప్రజలు, మహిళలు నమ్మరాదని వార్డు ప్రజలను, మహిళలను కోరారు. పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న మన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ కౌన్సిలర్ నాంసాని సరేశ్ బాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజుకుమార్, నాయకులు ఎండీ జహీర్ ,బోడ్డుపల్లి రాంమూర్తి, జుబేర్, ఇంతియాజ్ శ్రీకాంత్ ,నరేశ్,సాగర్, పవన్, ప్రదీప్, వెంకటేశ్, నస్రీన్, హసీనా, హైమదీ, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

**• భారీ మెజార్టీతో గెలిపించాలి**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 28: పెద్దపల్లి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డినే మళ్లీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని పలుగ్రామాల్లో ఇంటింటా ప్రచా రం నిర్వహించారు. మండలంలోని హన్మంతునిపేటలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్, బీసీసెల్ మండలాధ్యక్షుడు తీగల ధర్మపురి, సర్పంచ్ తీగల సదయ్య, నాయకులు భయ్యాకొమురయ్య యాదవ్‌లు ప్రచారం నిర్వహించి ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను అందజేశారు. మండలంలోని రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మర్కులక్ష్మన్ ఆధ్వర్యంలోఅంతగిరి కొమురయ్య, ఒడ్నాల శంకర్, ఎనుగుల మల్లయ్య, ఎనుగుల సదయ్య, డొంకెన రమేశ్, బొడ్డపల్లి కనుకయ్యలు బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను వివరిస్తూ గ్యాస్‌మొద్దును ధరలను చూపిస్తూ ఇం టింటా ప్రచారం చేశారు. పెద్దకల్వాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలేంద్ర రాములు యాదవ్ ఆధ్వర్యంలో పెగడ శ్రీనివాస్ యాదవ్, నర్ల అంజయ్యయాదవ్‌లు ఎన్నికల ప్రచారం చేపట్టారు. అందుగులపల్లిలో ఎంపీటీసీ పందిల్ల లక్ష్మన్ ఆధ్వర్యంలో నాయకులు కారే శ్రీనివాస్ యాదవ్, దామ సదయ్య, పుల్లూరి స్వామి తదితరులు ప్రచారం చేపట్టారు. కొత్తపల్లిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెట్టు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ కలవేనసాయి, కలవేన కుమార్, పెర్క కనుకయ్య, శ్రీనివాస్ సిరాలపు మహేశ్, రాయగట్టు, సుజాత, కలవేన గట్టమ్మ ప్రచారం చేశారు.

సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్28: సుల్తానాబాద్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావులు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పలు గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మూడోసారి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, సర్పంచ్ బండారి రమేశ్, ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్, ఉపసర్పంచ్ సంపత్, నాయకులు రమణ, నరేశ్, బాలయ్య, కొమురయ్య, పరషరాములు, సంపత్‌లతో పాటు తదితరులు ఉన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు, ఉప సర్పంచ్‌లు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్28: పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతోఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ కాల్వశ్రీరాంపూర్, తారుపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మవద్దని, మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, ఉపసర్పంచ్ సుదాటి కర్ణాకర్‌రావు, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం ఎంపీటీసీ మాదాసి సువర్ణరాంచంద్రం, నాయకులు సారంగపాణి, బర్ల తిరుపతి, రానవేన మానస, అనుమ కుమార్, రఘు, లక్ష్మి, స్వరూప, బొల్లి ప్రేమ్‌కుమార్, మొలుగూరి రవి, రాజేశ్, ఆనంద్, నర్సింహచారి, ఈర్ల శంకర్, అంబటి నరేశ్, స్వామి ,మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

**• మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు**

ఓదెల, అక్టోబర్ 28: మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం శానగొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల స్పందన చూస్తే సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిలు గెలవడం ఖాయమన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి బీఆర్ఎస్‌నే మళ్లీ గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గుంటి సునిత–శ్రీనివాస్, ఎంపీటీసీ జీల తిరుపతి, మాజీ సర్పంచ్ జీల రాజేశ్వరి, యూత్ మండలాధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, జోంగోని వెంకటేశ్ గౌడ్, నూనేటి కుమార్, గుంటి సదయ్య, రంగు రాజు, రంగు రంజిత్‌గౌడ్, మేడుదుల రమేష్, గుంటి రాకేష్, బండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.


2వ వార్డు సాగర్ రోడ్డులో ప్రచారంలో ఒగ్గు డోలు కళాకారుల నృత్యం


కాల్వశ్రీరాంపూర్ : మ్యానిఫెస్టోను వివరిస్తున్న మహిళా కార్యకర్తలు


12వ వార్డులో మ్యానిఫెస్టో వివరిస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి


కదంబాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ బాలాజీరావు

**• సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**

సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్28: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్, అల్లీపూర్ గ్రామాల్లో శనివారం ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షడు ప్రేమ్‌చందర్‌రావులు పర్యటించారు. అనంతరం బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. పలు విషయాలపై ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షడు ప్రేమ్‌చందర్‌రావు మాట్లాడుతూ, గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్న వారిని ప్రజలు అశ్వీరదించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు కోడెం సురేఖ–అజయ్, వసంత–మోహన్‌రెడ్డి, నాయకులు ఎఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక–శ్రీనివాస్‌గౌడ్, ఎఎంసీ వైస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, గరిగంటి కుమార్‌బాబు, మైలారం నారాయణ, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, రాజయ్య, రమణ, నరేశ్, పరుషరాములు, ఆయా గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు, ఉపసర్పంచులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.